REGD. NO. A. 18

విడి ప్రతి 0-20 న. పై

శుక్రవారం 15-9-61

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 33 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 37

## ఇచ్ఛాపురానికి ఒరిస్సా ముఖ్యమంత్రి సూచన

ప్రస్తుతం స్వతంత్రపార్టీవారి చేతిలోవున్న ఇచ్ఛాపురం నియోజకవర్గానికి కాంగ్రెసు అభ్యర్థిగా మూరంగి రాజాను నియమించవలసిందిగా ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ విజయానంద్ పట్నాయక్ ఆంధ్ర కాంగ్రెసుకువ్రాశారట. ఈనియోజకవర్గములో 35,000 మంది ఒరియా ఓటర్లు వున్నారట. మూరంగి రాజా ఒరిస్సావాడైనా, ఇచ్ఛాపురంలో నివసిస్తున్నాడట.

## లచ్చన్నకు మందసా రాజా పోటీ?

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న నియోజకవర్గమైన సోంపేటలో ప్రస్తుతము కాంగ్రెసు అభ్యర్థిగా సూచింపబడుతున్న వ్యక్తి శ్రీ జి. పద్మనాభం. కాని లచ్చన్నకు పద్మనాభం ఏ మాత్రం చాలడని, మందసారాజా అయితే తగిన అభ్యర్థిగా వుంటాడనే ఆలోచనలు ఆంధ్ర కాంగ్రెసు నాయకులలో కలుగుతున్నట్లున్నది. ఈ నియోజకవర్గంలో ఒరియాఓటర్లు 20 వేలు వున్నారట.

## హైదరాబాదు లేఖ

- ★ ఆంధ్ర రాజకీయాలలో కృష్ణమీనన్ ప్రమేయం
- ★ స్వతంత్రపార్టీ-కమ్యూనిస్టుపార్టీ సంప్రతింపులు
- ★ చంద్రమౌళి-పి. వి. జి. రాజుల లొంగుబాటు
- ★ మీనన్ మీటింగుప్రచారానికిలైసెన్సు నిరాకరణ

19 తేది నుంచి 26 తేది వరకు, రక్షణ మంత్రి కృష్ణమీనన్‌తో కలిసి, అరేబియా సముద్రంలో నౌకావిన్యాసాలను తిలకిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, పబ్లిక్ వర్కుల్సు మంత్రి శ్రీ అల్లూరి "నడిసముద్రంలో విహారయాత్ర" చేయబోతున్నారు. హైదరాబాద్ నుంచి కొంకవెళ్లి, కొచ్చిన్‌లో మీనన్‌ను కలుసుకొని, నౌకనెక్కి, 26 తేదికి బొంబాయి మీదుగా యీ మంత్రులిద్దరూ ఆంధ్ర రాజధానికి తిరిగి రానున్నారు. వచ్చీరావటం తోనే వారు ఢిల్లీకి వెళ్తున్నారు.

ఢిల్లీలో యీ నెలాఖరున ఉన్నతస్థాయి చర్చలు జరగనున్నాయని, అక్కడ యేదో ఒకతీగమైన రాజీ కుదురవచ్చునని కొందరు రాజకీయ నాయకులు తలపోస్తున్నారు. అలాంటి ప్రయత్నానికి అవకాశంగానే యీ ఎన్నికలసంఘ సమావేశం వాయిదా అని వారంటున్నారు.

మంత్రి అల్లూరి, సంజీవయ్య, కొత్త రఘురామయ్యగారలు మొన్ననే కలిసి రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ ద్వారా, ప్రధాని శ్రీ నెహ్రూ ప్రాపుపొందడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది చాలావరకు సఫలమౌతున్నట్లే అనిపిస్తున్నది. కృష్ణమీనన్ యీ "ఫ్రెంటు వ్యతిరేకకూటమి"కి అనుకూలమైనా, ప్రధాని నెహ్రూ వద్ద ఆయన యీ రాష్ట్రవ్యవహారాలను మాట్లాడించేందుకు అవకాశం వుంటుందా అనేది సందేహాస్పదం. ఎన్నికల సంఘంలో సభ్యుడుగా వుండివున్నట్లయితే, ఆంధ్ర వ్యవహారాలు చర్చకు వచ్చినప్పుడు చొరవ తీసుకొని, తానే యేమైనా చేయబూనుకోవచ్చును. అప్పుడు యితర అగ్రనాయకులు ఆయనతోడుట, ఆయన సూచనలను కాదనలేక పోవచ్చును. అలాంటి అవకాశంలేనపుడు "ఫలానావారు మనవారు, మనవారిని ఒకకంట కాపాడుకోవాలి" అంటూ యీ ఆంధ్రమంత్రిత్రయానికి ప్రధాని నెహ్రూ యెదుట శ్రీ కృష్ణమీనన్ "బ్లాంక్ చెక్" యిస్తారా అనేది సంశయాస్పదమే.


ఒకవంక కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించినంతవరకు మాత్రమేగాక, ఉత్తరాది వ్యవహారాల చక్కబెట్టడంలో కుదిరుటంగా వ్యవహరిస్తుంటే, ఆయనకు వ్యతిరేకంగా తయారౌతున్న యీ మంత్రిత్రయాన్ని గురించి ప్రధానికి సిఫారసు చేయటం అంతతేలికైన పనిగాదు గదా!

అందువల్లనే, ఇరువర్గాలు తనకు ఒక విధంగా అనుకూలమే కాబట్టి, రాజీకి యీ దారి యీ కేరళ కృష్ణరాయబారం జరిగే సూచనలు కన్పిస్తున్నాయి. దీనికి అవకాశం యిచ్చేందుకే మంగళవారం జరుగవలసిన ఎన్నికలసంఘ సమావేశం వాయిదాపడిందని విమర్శకులభావన.

### స్వతంత్ర—కమ్యూనిస్టు మంతనాలు

స్వతంత్రపార్టీ నాయకులు ఆచార్యరంగా గతశనివారం యిక్కడకువచ్చారు. నగరంలో వారు రెండురోజులున్నారు. బెజవాడ రామచంద్రారెడ్డి, గౌతు లచ్చన్న, యస్. యల్. రెడ్డిగారలు ఎన్నికలకు సంబంధించి వివిధ జిల్లాలలో అవలంబించవలసిన యెత్తుగడలను గురించి వారు రహస్యమంతనాలు జరుపుకున్నారు.

ఇటీవల కమ్యూనిస్టునాయకుడు శ్రీ మాకినేని బసవపున్నయ్య, సర్దార్ గౌతులచ్చన్నతో మంతనాలు జరిపారు. ఏ జిల్లాకా



—కొరవ 12-వ పేజీలో

## అల్లూరితో ఏ. సి. మంతనాలు

## రాజీప్రయత్నానికే ఎన్నిక సంఘసమావేశం వాయిదా

రాష్ట్రఎన్నికలసంఘం మంగళవారంనాడు శ్రీ కళ్లంరాజా అధ్యక్షతన యిష్టాగోష్ఠిచర్చ జరిపి, సెప్టెంబరు 25 కు వాయిదా వేయడానికి నిర్ణయించారు. 20 జిల్లాలలోను, ఇంకా 13 జిల్లాలకు సంబంధించి కరీకలకులు నివేదికలు అందకపోవటం బయటకారణమే గాని 'రాజీప్రయత్నం' అనే అంతరంగిక కారణం ఒకటి యీవాయిదాకు మూలం. ఈలోగా కళ్లంరాజా, అల్లూరి, కామత్రయం సమావేశమై వీలైనంతవరకు ఏకగ్రీవంగా జాబితా తయారు చేయడానికి ప్రయత్నిస్తారని తెలుస్తోంది. దాదాపు 80 శాతం సీట్ల విషయంలో యీముగ్గురు ఏకాభిప్రాయానికివచ్చే అవకాశం లేకపోలేదు. దీనికి శ్రీ సంజీవరెడ్డి వైఖరిలో ఇటీవల కానవస్తున్న మార్పు ఒక ప్రధాన కారణం కావచ్చును.

కాని ఏ. సి. కి మాత్రం యీవిషయం అంతగా రుచిస్తున్నట్లు తోచదు. అల్లూరిని బుట్టలో వేసుకొని సంజీవరెడ్డి తిరిగి యెక్కడ రాజకీయాలలో ప్రవేశిస్తారో అనే అనుమానం వారికి లేకపోలేదు. సంజీవరెడ్డి పదవి అనంతరం, శ్రీ అల్లూరికి అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షపదవి యిచ్చేపద్ధతిపై, శ్రీ సంజీవరెడ్డి గారు తిరిగి రాష్ట్రరంగంలోకివస్తారని కొన్ని వర్గాలలో పుకారుగావున్నది. దానికి అల్లూరి అంగీకరించినా, రాష్ట్ర ముఖ్య మంత్రిత్వం మాత్రం మళ్ళీ సంజీవరెడ్డికిగాక, మరెవరి చేతులోనైనా వుండేట్లుచూడటం మంచిది గదా! ఈ విధమైన అభిప్రాయాలతోనైతేనేమి, లేక ఎన్నికల సంఘంలో తనమాట సాగకపోవటం ప్రారంభమౌతున్నందువల్లనైతేనేమి, వారు అల్లూరితో మంతనాలు ప్రారంభించారని విశ్వసనీయంగా తెలుస్తోంది.

అఖిలభారత కాంగ్రెసు సర్క్యులర్ ప్రకారం ప్రస్తుతంవున్న శాసనసభ్యులు తమ పూర్వపు నియోజకవర్గాలలోనే వుండాలని, లేదా కనీసం వ్యాగ్రితం చేరివున్న నియోజకవర్గంలోనైనా వుండాలనిందేగాని, నియోజకవర్గాలు మార్చుకోవడానికి వీలులేదని అల్లూరి వర్గీయులు గట్టిగావున్నారు. దాన్ని బ్రహ్మానందరెడ్డికూడా కాదనేస్థితిలో లేకపోవటంవల్ల నేరుగా అల్లూరితోనే సంబంధాలు పెట్టుకొని, చల్లగా నెల్లూరునుంచి రాష్ట్రాలకు మారుకోజూస్తున్నారు. కాని దీనికి యింకా అల్లూరి తలవూపినట్లు తోచదు. ఆఖరి క్షణంలో సర్దుబాటుగా అంగీకరిస్తే అంగీ

—కొరవ 7-వ పేజీలో.


### ఫైన్ కాఫీ వర్క్సు వారి

శ్రేష్ఠతరమైన కాపీపొడి - వక్కపొడి

| | | | |
|---|---|---|---|
| కాపీపొడి | ప్లాంటేషన్ ఎ. | 400 గ్రాములు | రూ. 3-00 |
| | | 200 ,, | 1-50 |
| | | 100 ,, | 0-75 |
| | | 50 ,, | 0-38 |
| వక్కపొడి | మేలురకము | 150 గ్రాములు | రూ. 1-50 |
| | | 75 ,, | 0-75 |

ప్రశస్తమైన కల్తీలేని యీ పొడులను వాడండి.

Best Quality Coffee & Betal Nut Powders of Fine Coffee Works

ఏజంట్లు కావలెను - వ్యాపారస్థులకు మంచి కమీషన్ ఇవ్వబడును.

ఫైన్ కాఫీ వర్క్సు, ట్రంకురోడ్డు - నెల్లూరు

# నెల్లూరు

## రాచర్లపాడు రైల్వే స్టేషను

### పదహారు గ్రామాలకు సౌకర్యమైన ఈ స్టేషన్ను ప్రయాణయోగ్యం చేయవలసిందిగా విజ్ఞప్తి

క్రాసింగ్ సౌకర్యం కలమంచి, అల్లూరురోడ్డు రైల్వేస్టేషన్లమధ్య ఐదేళ్ల నాడు ఒకస్టేషన్ నిర్మించారు. పూర్తి సిబ్బందిని నియమించారు. వారికి కాన్వర్టర్ వసతులు ఏర్పరచారు. కాని దానిని ప్రయాణీకుల రాకపోకలకు అనుకూలంగా మార్చనందున, దానికింతేక అటవీప్రాంతములోవున్న గ్రద్దగుంట, నార్తుఅములూరు, క్రొత్తూరు, దగదర్తి, తిరుమలూరు, చవటపుత్తేడు, రాచర్లపాడు వగైరా 16 గ్రామాలప్రజలకు బహుళ ప్రయోజనకరంగా వుండవలసిన ఈ స్టేషన్ నిరుపయోగంగా వుంటున్నది. రాచర్లపాడునుప్యాసింజర్ల స్టేషన్ గా మార్చవలసిన ఆవశ్యకతను గూర్చి, ఛత్రగాగోల్లు పంచాయతీ అధ్యక్షుడు, ఉపాధ్యాయుడైన శ్రీ సి. వెంకటరత్నం గత 30 తేది నెల్లూరువచ్చిన దక్షిణ రైల్వేజనరల్ మేనేజరును కలుసుకొని నివేదిక సమర్పించారు. వారు సంతోషముతో ఈ విషయాన్ని పరిశీలించి, తగిన సౌకర్యం కల్గిస్తామన్నారు. అట్లనే ఈ నెల 10 తేది వచ్చిన విజయవాడ డివిజనల్ సూపరింటెండెంటును కూడా శ్రీ వెంకటరత్నం కలుసుకొని ప్రజల ఈ కోర్కెను వారి దృష్టికి తెచ్చారు. వారు తప్పక సహాయపడగలవని వాగ్దానం చేశారు.

శ్రీ కత్తి సుబ్బారావుగారి రైల్వే వినియోగదార్ల సంఘంకూడా కొంత ఆందోళన చేస్తే, రాచర్లపాడు స్టేషన్ ప్రయాణీకుల స్టేషన్ గా మారడం అంతపెద్దపని గాదు.

—ఓ. వి.

### కావలిలో "రక్తకన్నీరు"

కావలి కాలాల ఓపెన్ ఏర్ థియేటర్లో ఈ నెల 3 తేది "రక్తకన్నీరు" నాటకం ప్రదర్శించబడింది. నాటకాన్నికూడా సినిమావలె ప్రదర్శించి రక్తికట్టించగల నాగభూషణంగారి ప్రతిభనుగూర్చి వ్రాయవలసినఅవసరంలేదు. ఈ ప్రదర్శనం నాట్యదర్శకులు శ్రీ వెంకటచినసత్యం సహాయార్థం ఏర్పాటు చేయబడిందట.

—కె. ఎస్. రావు.



నెల్లూరు రోటరీక్లబ్ విందు సమావేశంలో వుపన్యసిస్తున్న రోటరీ గవర్నరు డాక్టర్ గణేష్ వి. జోషి. చిత్రంలో ఎడమనుండి వరుసగా: కార్యదర్శి శ్రీ అబ్దుల్లాఖాన్, అధ్యక్షుడు శ్రీ సుంకు శంకర్, శ్రీ జోషి, క్లబ్బు మాజీ అధ్యక్షుడు డాక్టర్ మోహనరావు, ఉపాధ్యక్షుడు శ్రీ ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు.

### కోడూరు బస్సుప్రమాదం

ప్రయాణీకులకు దెబ్బలు తగులకుండా, బస్సుకు నష్టం జరగకుండా వేలు మొదలియారుగారి కోడూరు బస్సు 7 తేది కల్లపాలెం సమీపంలో ఒక చిన్న ప్రమాదానికి గురియైంది. ఇటీవల కొత్తపాలెమునకు క్రొత్తబస్సు వడిచిన తర్వాత ఈ రూటులో బస్సులమధ్య పోటీలు, తంటాలు ఎక్కువైనవి. ఈ పోటీ — నిర్ణీత వేళలకు నడపడంలో, బస్సులను సరైన స్థితిలో వుంచడంలో, రేట్లు తగ్గించడంలో, రేడియోలు తంటాలువగైరా సౌకర్యాలను కలిగించడంలో—వుంటే ప్రయాణీకులు సంతోషింతురు. కాని ఆ విషయాల్లో శ్రద్ధలేదు. బస్సుపడిపోయినా, ప్రయాణీకుల ప్రాణాలుపోయినా ఒకదానిని అధిగమించి యింకొకటి పోవడమే వీరికి కావలసింది. ఒక్కొక్కసారి ప్రయాణీకులు ప్రాణాలు పిడికిటిలో పట్టుకొని ప్రయాణించవలసి వస్తున్నది. ఈ పరిస్థితి ఇట్లనే కొనసాగడం ప్రమాదకరం. కొత్తపాలెంబస్సు, పొట్లపూడి (ఎ. పి. యన్. 1305) బస్సుల వేళలలో కొంతమార్పుచేసి, ఒకదానికి ఒకదానికిమధ్య వ్యవధి ఎక్కువచేయడం అవసరం. ఆర్. టి. ఓ. గారు తక్షణం శ్రద్ధవహించవలసినవిషయం.

మాటలోమాట: బస్సుల జాతీయకరణ జిల్లాలోఅమలు జరిగినా, యిప్పట్లో కోడూరు వంటి చిన్న రూట్లకు వర్తింపజేయబోరు. అందువల్ల లేల్యాండులు గాకపోయినా మంచి స్థితిలో నమ్మకంగా నడువగల బస్సులను పాతవాటి స్థానంలో పెట్టవలసిందిగా వేలు మొదలియార్ గారిని కోరుచున్నాము.

—ఒక ప్రయాణీకుడు.

### ఆత్మకూరు పంపుసెట్లు

దేశమంతా వర్షాలు, వెల్లువలైతే, ఆత్మకూరుతాలూకాలో వరినాట్లకు నీళ్లు లేవు. ఒక్క ఆత్మకూరు చెరువుక్రిందనే 2,000 ఎకరాల మాగాణివుంటే, నార్లు పోసుకొని, నీటికై నీళ్ళులేక వెతలు పడుతున్నారు. పొలాల్లో బావులున్నవి. సకాలంలో పంపుసెట్లు సరఫరాఅయితే నాటువేత నిరాటంకముగా సాగిపోతుంది. పంపుసెట్లనుగూర్చి వ్యవసాయశాఖాధికారికి నివేదించాము. క తె

—కొరవ 10-వ పేజీలో

పండిత
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

పసిరికలు — కామెర్లు
భయపడపనిలేదు
★
డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకులపేట — నెల్లూరు.

పిటా - అశోక
స్త్రీలపాలిటి వరప్రసాదిని
శ్వేతరక్త ప్రదరము - ఋతుశూలలు - ఋతుబద్ధము - నడుమునొప్పి - నిద్రలేకుండుట - బలహీనము - మున్నగు గర్భాశయ వ్యాధుల పోగొట్టి టానిక్కుగా పనిచేయును.
6 ఔన్సుల సీసా రూ. 2-50
12 " " 4-50
సి. ఆర్. గోపాల్,
ట్రంకురోడ్డు—నెల్లూరు




# ఇతర జిల్లాలు

### ఒంగోలుసమితి

సెప్టంబరు 4 తేదిన ఒంగోలు పంచాయతీ సమితి సమావేశం పోలీసురక్షణలో జరగడం గమనార్హమైనవిషయం. ఒంగోలుసమితిసభ్యురాలు శ్రీమతి వేముల నాగరత్నమ్మ సభ్యత్వం రద్దయినట్లు ఆసమితిఅధ్యక్షుడు శ్రీ వై. రామలింగారెడ్డి యిచ్చిన నోటీసు కారణంగా గంద్రగోళం ఏర్పడి, పోలీసు బందోబస్తులో జరుగవలసివచ్చింది.

శ్రీమతి నాగరత్నమ్మ మునిసిపాలిటీలో యిల్లుకలిగి నివాసం, ఉద్యోగం నెరపుతున్నందున, పంచాయతీసమితుల చట్ట ప్రకారం ఆమెసభ్యత్వం రద్దయినదని సమితి అధ్యక్షుని వాదం. సభ్యత్వాన్నిరద్దుచేసేహక్కు ఎలక్షన్ కమిషనర్ కే కలదని అధ్యక్షునికిలేదని శ్రీమతి నాగరత్నమ్మ అక్షేపణపిటిషన్ దాఖలుచేసినది. కానిసమితి అధ్యక్షుడుగా తానురద్దుచేశానని, అవసరమైతే ఆమె కోర్టుకు వెళ్ళవచ్చునని, ఆమె అక్షేపణను త్రోసివేశారు.

సమితిబడ్జెట్, అధ్యక్షునికాస్టింగ్ ఓటుతో ఆమోదింపబడింది. ఓటింగులో 16 మంది వ్యతిరేకంగా, 16 గురు అనుకూలంగా ఓటు చేశారు. శ్రీమతి నాగరత్నమ్మను ఓటుచేయనీయలేదు. ఈ ఉదంతంగురించియు, అధ్యక్షునిపై చర్య తీసుకోవాలని కోరుతూ నాగరత్నమ్మతోసహా 17 మంది సభ్యులు ప్లానింగు శాఖ కార్యదర్శికి వ్రాశారు. కలెక్టరుకుకూడ తంతులిచ్చారు.

పంచాయతీరాజ్ ఎట్లా విచ్ఛిన్నకరమార్గం ధరిస్తున్నది, పై సంఘటనే తార్కాణం.

### ఒంగోలు మున్సిపల్ సమావేశం

ఇటీవల జరిగిన ఒంగోలు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో, ఒంగోలు రేట్ పేయర్లు హైకోర్టులో దాఖలుచేసిన రిట్ పిటిషన్ పై వాదించుటకు అడ్వొకేట్ జనరల్ కు ఆదేశమిస్తూ, ఈ సందర్భంలో కమిషనర్ ను, ఛేర్మన్ ను హైదరాబాద్ కు పంపాలని, తీర్మానించబడింది.

ఈ రిట్ పిటిషన్ పై లోగడ హైకోర్టువారు తాత్కాలిక యింజక్షన్ మంజూరుచేసి వున్నారు.

గ్రాంటుగా రు. 5 లక్షలు ఇవ్వమ మంజూరుచేయుమనీ; మునిసిపాలిటీ చెల్లించాల్సిన పాత అప్పులను 3 ఏండ్లవరకు వసూలును వాయిదా వేయుమని ప్రభుత్వాన్ని కోరుతూ కూడా తీర్మానించారు.

### చిలకలూరిపేటలో నాదస్వర గురుకులం

ఆంధ్రప్రదేశ్ సంగీతనాటక అకాడమీ ఆధ్వర్యాన నాదస్వర గురుకులం గుంటూరు జిల్లాలోని చిలకలూరిపేటలో స్థాపించబడింది. ఈ నెల 1 వ తేది దాని ప్రారంభోత్సవం జరిగింది. దీనికి, నాదస్వర సార్వభౌమ షేక్ ఆదంసాహెబ్ ను కులపతిగా నియమించారు. నాటి ప్రారంభోత్సవ సభకు ప్రదేశ్ అకాడమీ సభ్యులు శ్రీ వెంకటి రామాంజనేయులు అధ్యక్షత వహించారు. గురుకుల సాంప్రదాయాలు, చిలకలూరి

—కొరవ 10-వ పేజీలో.

